
సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం, 27, ఆగస్టు, 2022

గిన్నిస్ రికార్డు సాధించిన జీవీఎంసీ



విశాఖ నగరంలో 25 వేల మందితో 40 ప్రాంతాల్లో 28 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి జీవీఎంసీ వరల్డ్ రికార్డు సాధించింది. శుక్రవారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమంలో నగర వాసులు పెద్ద ఎత్తున పాల్గొని రికార్డు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. సముద్ర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో ఇజ్రాయిల్ 16 వేల మందితో నిర్వహించి సాధించిన వరల్డ్ రికార్డును జీవీఎంసీ అధిగమించి.. కొత్త రికార్డును నెలకొల్పింది. అలాగే విశాఖ నగరం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సాధించింది. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ నీలమ్ ఈ అవార్డును ప్రకటించారు.



స్వచ్ఛతలో రికార్డ్
70 టన్నుల వ్యర్థాల సేకరణ

8లో

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, పార్లే సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు





ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ద్వారా తయారుచేసిన కళ్ల జోడు స్టాళ్లను పరిశీలిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

విశాఖ ప్రజలకు సెల్యూట్

'**కీలక కార్యక్రమాలకు,** బృహత్తర ప్రాజెక్టులకు విశాఖ కేంద్రంగా మారింది. సుందరమైన సాగర **తీరాన్ని పరిరక్షించేందు**కు అంతా ఒక్కటై నడుంబిగించి రికార్డు కార్యక్రమాన్ని చేపట్టిన విశాఖ **ప్రజలకు నా అభినంద**నలు. ఈ స్ఫూర్తితో రాష్ట్రమంతటా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అడుగులు **వేద్దాం. భవిష్యత్తులోనూ** ప్లాస్టిక్ రహిత ప్రాజెక్టులకు విశాఖపట్నం కేంద్రంగా మారనుంది. **అదే విధంగా విద్యార్థు**లకు ఉన్నత భవితను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. **ఇందుకోసం విద్యారం**గంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం. పట్టాతో పాటు ప్రతి విద్యార్థీ **ఉపాధి అవకాశాలు పొం**దేలా ప్రణాళికలు రూపొందించాం.'

- విశాఖ పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- **ఈ స్ఫూర్తితో రాష్ట్రమంతటా ప్లాస్టిక్ నిషేధిద్దాం**
- **భవిష్యత్తులో ప్లాస్టిక్ రహిత ప్రాజెక్టులకు వైజాగ్ కీలకం**
- **విద్యార్థులకు ఉన్నత భవితను** అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- విశాఖ పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- నగరంలోనూ, యువతరంలోనూ కొత్త ఉత్సాహం నింపిన సీఎం



విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

మహా నగరంలో దాదాపు 4 గంటల పాటు **సాగిన ముఖ్యమంత్రి** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్య**టన కొత్త ఉత్సాహాన్నిచ్చిం**ది. ప్లాస్టిక్‌పై యుద్ధం **చేస్తున్న జీవీఎంసీ చర్య**లను ముఖ్యమంత్రి ప్రశంసించారు. **ఎక్కడా ప్లాస్టిక్** ఫ్లెక్సీలు లేకుండా చేసిన కలెక్టర్ మల్లికార్జునను అభినందించారు. మన తీరాన్ని మనమే పరిరక్షించుకోవాలంటూ ముందుకు వచ్చిన విశాఖ ప్రజల స్ఫూర్తిని కొనియాడారు. భవిష్యత్తులో కొత్తగా చేపట్టబోయే మెగా కార్యక్రమాలకు ఉత్సాహాన్ని అందించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీసైకిల్ కోసం పార్లే ఫ్యూచర్ ఇన్‌స్టిట్యూట్ ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో.. తమకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని స్థానిక యువత చప్పట్లతో హర్షం వ్యక్తం చేసింది. ఇన్నాళ్లూ మంచి మార్కులతో పట్టాలు పొందినా సరైన నైపుణ్యం లేకపోవడంతో పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు పొందలేకపోతున్నామనే నిరాశ నిస్పృహలతో ఉన్న విద్యార్థులకు సీఎం జగన్ ఆలోచన దిక్సూచిలా మారింది. గ్రాడ్యుయేట్లకు క్లౌడ్ కంప్యూటింగ్, నెట్ వర్కింగ్, డేటా బేస్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలటిక్స్, వెబ్ డిజైన్ వంటి విభిన్నమైన కోర్సులను మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తుండటం.. సరికొత్త అధ్యాయానికి తెరతీశారంటూ యువతరం సంతోషం వ్యక్తం చేస్తోంది.

– సాక్షి, విశాఖపట్నం

సెంటర్‌స్ప్రెడ్‌లో..

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

- కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం
- స్పందనలో 155 అర్జీల స్వీకరణ



సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ సుమిత్ కుమార్, పక్కన ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్‌లు

సాక్షి,పాడేరు: జిల్లాలో గిరిజనుల వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమ వ్యక్తిగత, గ్రామాల సమస్యలపై కలెక్టర్, ఇతర అధికారులకు వినతులు అందజేశారు. భారీగా అర్జీదారులు తరలిరావడంతో ఐటీడీఏ ప్రాంగణంలో రద్దీ నెలకొంది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో గిరిజనుల నుంచి వస్తున్న అన్ని వినతులకు సత్వరం పరిష్కారం చూపాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. రిట్ పిటీషన్లకు వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని తెలిపారు. స్పందన వినతులపై సీఎం కార్యాలయం నుంచి కూడా ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారని, ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్పందన పోర్టల్‌లో వినతులన్నింటిని పొందుపరిచి అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి గిరిజనులకు సత్వర న్యాయం అందించాలన్నారు.

స్పందనకు 155 ఫిర్యాదులు

స్పందన కార్యక్రమంలో 155 వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు, పోడు భూములకు పట్టాలు, విద్యాలయాల్లో సీట్ల పెంపు అంశాలపై కలెక్టర్‌కు పలువురు అర్జీలు అందజేశారు. గడుతూరు పంచాయతీ వెదురు మామిడి నుంచి బొడ్డమామిడి వరకు, సీతబంద నుంచి నెయ్యలబంద, బర్సింగి నుంచి కుడాసింగి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని జి.మాడుగుల ఎంపీపీ కొర్ర పద్మ కోరారు. ఎం.మాకవరం నుంచి గింజర్తి

మిగతా 2వ పేజీలో ►

మళ్లీ ఆంత్రాక్స్ భయం



దొరగూడ గ్రామస్తులు

- వ్యాధులతో దొరగూడ సావాసం

ఏజెన్సీలో కొంతకాలంగా అదుపులో ఉన్న ఆంత్రాక్స్ మళ్లీ ముంచంగిపుట్టు మండలం దొరగూడలో గిరిజనులను భయపెడుతోంది. ఏడుగురు గిరిజనుల్లో ఆంత్రాక్స్‌లక్షణాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. అవగాహన లోపం ఈ గ్రామస్తులకు శాపంగా మారింది.దీంతో నిత్యం వీరు వ్యాధులతో సావాసం చేస్తున్నారు. వ్యాధులు వస్తే పసరు మందులతో కాలం వెళ్లదీస్తూ, మృత్యువాత పడుతున్నారు. అధికారులు సేవలందిస్తున్నా వాటిని వినియోగించుకోవడం లేదు. 2008లో ఆంత్రాక్స్ కేసులు ముంచంగిపుట్టు మండలంలోని కర్లపొదర్ గ్రామంలో వెలుగు చూశాయి. తరువాతా దోడిపుట్టు పంచాయతీ చిన్నసిందిపుట్టు, మేబ,సుత్తిగూడ,అర్సిగూడ తదితర గ్రామాల్లో కేసులు నమోదయ్యాయి. ఐదేళ్ల కిందట హుకుంపేట మండలం పనసపుట్టు గ్రామంలో ఆంత్రాక్స్ సోకి ఇద్దరు గిరిజనులు మృత్యువాత పడ్డారు.

- 3లో

క్లుప్తంగా...

ఆరోగ్య కరదీపిక ఆవిష్కరణ



ఆరోగ్య కరదీపికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్, పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే విధంగా గిరిజన సంక్షేమశాఖ విద్యా విభాగం ముద్రించిన మన ఆరోగ్యం–మన చేతుల్లోనే అనే ఆరోగ్య కరదీపికను కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ శుక్రవారం ఐటీడీఏ సమావేశమందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అనారోగ్య సమస్యలు, లక్షణాల ఆధారంగా స్క్రీనింగ్, సత్వర నిర్ధారణతో సరైన చికిత్స సకాలంలో అందించాలనే లక్ష్యంతో ఈ కరదీపిక రూపొందించినట్టు చెప్పారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆరోగ్య కరదీపిక రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ జి.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, గిరిజన సంక్షేమ డీడీ ఐ.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సంగంవలసలో గిరిజనుడికి కుష్టు వ్యాధి లక్షణాలు



భీమన్నను పరిశీలిస్తున్న జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారి విశ్వేశ్వరనాయుడు

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ సంగంవలస గ్రామానికి చెందిన కొర్రా భీమన్న(62) అనే గిరిజనుడు కొంత కాలంగా కుష్టు వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నాడు. ఏ వ్యాధో తెలియక ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నాడు. శుక్రవారం ఆ గ్రామానికి వైద్య శిబిరం నిమిత్తం వెళ్లిన జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి టి.విశ్వేశ్వరనాయుడు భీమన్న పరిస్థితి గమనించారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్టు గుర్తించి, రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఇలాంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నాయోమోనని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో లబ్బూరు వైద్య సిబ్బంది రాజారావు,జనకమ్మ, తులసీరాం పాల్గొన్నారు.

వైభవంగా తిరు కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దేవనాథ జీయర్ స్వామి

కొమ్మాది: భీమిలి బీచ్ రోడ్డు మంగమారిపేటలోని వారీజా ఆశ్రమంలో శుక్రవారం శ్రీయాగం సందర్భంగా ఉదయం 9.30 గంటలకు మహా పూర్ణాహుతి, 10 గంటలకు లోక కల్యాణార్థం పెరుమాళ్లకు తిరు కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం 11.30 గంటలకు శ్రీ దేవనాథ జీయర్ స్వామిచే తీర్థ ప్రసాద గోష్ఠి, తదియారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీకాంత్, సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో పంటల సాగుపై ప్రణాళిక

- సకాలంలో రాజ్మా విత్తనాల పంపిణీ
- కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో పంటల సాగుపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, నాబార్డు, వెలుగు, జిల్లా వ్యవసాయ సలహామండలి పాలకవర్గంతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ, వాణిజ్య పంటల ఉత్పత్తుల గిట్టుబాటు ధరలపై, పంటల్లో అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. రాజ్మా విత్తనాలను సకాలంలో రైతులకు సరఫరా చేయాలని, పసుపు మద్దతు ధరపై వచ్చే సమావేశంలో స్పష్టత ఇవ్వాలని తెలిపారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు తహసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 115 కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పసుపునకు గిట్టుబాటు ధర

ఏజెన్సీలో నాణ్యమైన పసుపు సాగు చేస్తున్నారని, గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి సూచించారు. రైతులకు పవర్ టిల్లర్లు, టార్పాలిన్లు సరఫరా చేయాలని, రాజ్మా విత్తనాల పంపిణీకి త్వరితగతిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్ నందు, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్‌కుమార్, నాబార్డు డీడీఎం ఎస్.శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ మురళి తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు

సాక్షి,పాడేరు: మాతాశిశు మరణాల నివారణకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం వైద్యారోగ్యశాఖ, ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలోని ఉప్ప, దారకొండ, గోమంగి, సుంకరమెట్ట, రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గంగవరం, పిడలమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇంత వరకు చోటు చేసుకున్న మాతృ మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణులపై వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రసవ సమయానికి ముందుగానే సమీప ఆస్పత్రుల్లో చేర్పించాలని ఆదేశించారు. గర్భిణుల ఫోన్ నంబర్లు వైద్య సిబ్బంది వద్ద ఉండాలని, వారితో ఎప్పటికప్పుడు మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సౌకర్యాలకు సంబంధించి కలెక్టర్ ఆరా తీశారు. ఆశా, అంగన్‌వాడీలు కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలని, సకాలంలో గర్భిణులకు వైద్య సేవలు కల్పించడంతో పాటు సుఖ ప్రసవాలు చేసేందుకు కూడా కృషి చేయాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పంపిణీచేసి రక్తహీనత సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సుజాత, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె.లీలా ప్రసాద్, పలు పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

లక్ష సిల్వర్ ఓక్ మొక్కలు పెంచాలి

- ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



ఉద్యానవన అధికారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు : స్థానిక ఐటీడీఏ పరిధిలోని హెచ్ఎన్‌టీసీలో లక్ష సిల్వర్‌ఓక్ మొక్కలు పెంచాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఉద్యానవన అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. చింతపల్లి, అరకులోయ మండలంలోని కొత్తవలస హెచ్ఎన్‌టీసీలలో ఔషధ మొక్కలు, ఉద్యానవన తోటలు, మిరియాల నర్సరీల పెంపకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులకు సిల్వర్‌ఓక్ మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. అద్దె ట్రాక్టర్లు వినియోగించి భూమి దుక్కి పనులు చేయాలని, నర్సరీలకు అవసరమైన నీటి సదుపాయం కల్పించాలని సూచించారు. హెచ్ఎన్‌టీసీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరికరాలు సమీకరణ ప్రణాళికలు పరిశీలించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఎ.రమేష్‌కుమార్, పీహెచ్‌వో ఎన్.శరత్, పీఏవో కె.ఝాన్సీ, ఉద్యానవన అధికారి ఎల్.బొంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



వైద్య సిబ్బంది,గిరిజనులతో మాట్లాడుతున్న రామచంద్రుడు

హుకుంపేట: ఏజెన్సీలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ చేయాలని నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్(ఎన్‌వీబీడీసీపీ) స్టేట్ కో–ఆర్డినేటర్ సి.రామచంద్రుడు ఆదేశించారు. మండలంలోని మఠం పంచాయతీ కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ జరుగుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రుడు మాట్లాడుతూ దోమ తెరల వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బసవరాజు, ఏఎంవో శేషయ్య, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ, ఎంపీహెచ్ఈవో కోడా మహేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'శ్రావణ' వ్రతాలు

- 1800 మంది మహిళలు ఆచరణ
- అమ్మవారి నామస్మరణతో హోరెత్తిన సింహగిరి



వేదికపై అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు, అర్చకులు, పాల్గొన్న ఈవో భ్రమరాంబ తదితరులు



బహుమతులు అందజేస్తున్న ఏఈవో ఆనందకుమార్

సింహాచలం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు రెండు బ్యాచ్‌ల్లో జరిగిన సామూహిక వరలక్ష్మీవ్రతాల్లో సుమారు 18 వందల మంది మహిళలు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించారు. అమ్మవారి నామస్మరణతో సింహగిరి హోరెత్తింది. సింహగిరి మాడ వీధిలో భారీ వేదికపై అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మహాలక్ష్మి ఆశీనింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, కలశారాధన, అష్టోత్తర కుంకుమ పూజలను విశేషంగా నిర్వహించారు. మహిళలతో అమ్మవారి నామాలను పఠింపజేస్తూ అర్చకులు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరింపజేశారు. అనంతరం శ్రావణ మంగళ గౌరీదేవి వ్రత కథను వివరించారు.

ఉచితంగా పూజా సామగ్రి : వ్రతంలో పాల్గొన్న మహిళలందరికీ దేవస్థానం ఉచితంగా పూజా సామగ్రి, ప్రసాదం, రవికెలు అందజేసింది. కొండదిగువ నుంచి సింహగిరిపైకి ఉచితంగా దేవస్థానం బస్సుల్లో ప్రయాణం కల్పించారు. వ్రతం అనంతరం స్వామివారి దర్శనాన్ని ఉచితంగా అందజేశారు. అన్నదాన భవనంలో మధ్యాహ్నం అన్నప్రసాదం అందజేశారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, వేదపండితులు కపిలవాయి నరసింహమూర్తి, కపిలవాయి అగ్నిరామకుమార్, గుడిమెళ్ల శ్రీకాంతాచార్యులు, గోదావరి సురేష్‌శర్మ, మధుర సోమయాజులు, చావలి శంకరశర్మ, లలిత్‌శర్మ, కాళ్లకూరి సుబ్రహ్మణ్యేశ్వశర్మ, అనూష్ అమ్మవారికి పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో డి.భ్రమరాంబ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, దశమంతుల రామలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితుడు చందు యాదవ్ ఈపూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం ఏఈవో ఆనందకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే లాటరీ ద్వారా ఎంపికైన పలువురు మహిళలకు బహుమతులు అందజేశారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

▶ 1వ పేజీ తరువాయి వరకు మెటల్ రోడ్డు, మాకవరం పాఠశాలలో ప్రహరీ నిర్మాణాలను చేపట్టాలని కొయ్యూరు మండలం ఎం.మాకవరం సర్పంచ్ ఎం.చినతల్లి, తెల్లరేషన్ కార్డు, వృద్ధాప్య ఫించన్ మంజూరు చేయాలని హుకుంపేట మండలం అడ్డుమండ గ్రామానికి చెందిన వి.బి.రాజారావు కోరారు. సాగులో ఉన్న అటవీ భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేయాలని కొయ్యూరుకు చెందిన సుర బోయిన విద్య, బాబూరావు, లక్ష్మి, తదితరులు వినతిపత్రాలు అందజేశారు. బొడ్డుమామిడి, జోడిమామిడి, బందలపనుకు, ఆకుతోట గ్రామాలకు ఆశా కార్యకర్తలను నియమించాలని జి.మాడుగుల మండలం గడుతూరు సర్పంచ్ కె.అప్పలమ్మ కోరారు. వినికిడి యంత్రం మంజూరు చేయాలని హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ బైరోడి వలసకు చెందిన కాంతిరాజు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ డీడీ ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమశాఖ పాడేరు, అరకు ఈఈలు డి.వి.ఆర్.ఎం.రాజు, కె.వేణుగోపాల్, డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సుజాత, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె.లీలా ప్రసాద్, డీఎల్‌పీవో పీఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

చేపల వేటకు వెళ్లి గోదావరిలో గల్లంతు

ఎటపాక : చేపల వేటకు గోదావరికి వెళ్లిన వ్యక్తి నీటిలో గల్లంతయ్యాడు. మండల పరిధిలోని గన్న వరం గ్రామానికి చెందిన ఎర్రం మల్లేశ్వరరా వు(40) శుక్రవారం ఉదయం మరో ఇద్దరు వ్యక్తు లతో కలిసి మురుమూరు సమీపంలోని గోదావరి నది వద్దకు చేపల వేటకు వెళ్లారు. అయితే వాగు, నది సంగమ ప్రాంతంలో నీటిలో వలలు వేసే క్రమంలో మల్లేశ్వరరావు గల్లంతయ్యాడు. అతడి ఆచూకీ కోసం రాత్రి వరకు నీటిలో గాలించినప్ప టికీ ఫలితం లేకపోయింది. వీఆర్వో వీరమ్మ సమా చారంతో ఎస్‌ఐ పార్థసారథి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశ్వరరావుకు భార్య రాధ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



రైలు పట్టాలపై పడి ఉన్న మృతదేహం

పాయకరావుపేట : నాగరాజుపేట రైల్వేగేటు సమీపాన లింగాలకాలనీ వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు తుని రైల్వే పోలీసు ఎస్‌ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టి నట్టు తెలిపారు. మృతుడి వివరాలు తెలియలేద న్నారు. గులాబీ రంగు చొక్కా, నల్లరంగు ప్యాంటు ధరించి వున్నాడన్నారు. వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని, కుడి చేతికి ఏదో ఆప రేషన్ జరిగినట్టుగా ఉందని తెలిపారు.మృతదే హాన్ని తుని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రూ.30 లక్షల విలువైన గుట్కా స్వాధీనం



గుట్కాలోడుతో పోలీసులు స్వాధీనం చేసుకున్న కంటైనర్ లారీ

కశింకోట : కశింకోటలో పోలీసులు శుక్రవారం భారీగా గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. సొత్తు విలువ రూ.30 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి అందించిన వివరాల ప్రకారం ...కర్నాటక రాష్ట్రం బీదర్ జిల్లా నుంచి ఒడిశా రాష్ట్రానికి కంటైనర్ లారీలో తరలిస్తున్న గుట్కాను కశింకోట శివారులో పోలీసులు పట్టుకున్నారు. 91 సంచుల్లో నింపిన గుట్కాను స్వాధీనం చేసు కున్నారు. బీదర్ జిల్లాకు చెందిన సోదరులైన డ్రైవర్ మహ్మద్ ఇమ్రాన్ (26), మహ్మద్ ఈరాఫ త్(23)లను అరెస్టు చేశామని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మన్యంలో మళ్లీ ఆంత్రాక్స్ భయం



నిల్వ ఉంచిన మాంసం



దొరగూడ గ్రామం..

సాక్షి,పాడేరు : గిరిజన ప్రాంతాల్లో కొంతకాలంగా అదుపులో ఉన్న ఆంత్రాక్స్ మరలా ముంచంగిపుట్టు మం డలం దొరగూడలో గిరిజనులను భయపెడుతోంది. 2008లో ఆంత్రాక్స్ కేసులు ముంచంగిపుట్టు మండలంలోని కర్లపొదర్ గ్రామంలో వెలుగు చూడగా అప్పట్లో పలు గ్రామాల్లో మరణాలు కూడా చోటు చేసుకున్నాయి. ఇదే మండలంలోని దోడిపుట్టు పంచాయతీ చిన్న సిందిపుట్టు, మేజ, సుత్తిగూడ, అర్సిగూడ, తదితర గ్రామాల్లో అప్పట్లో ఆంత్రాక్స్ కేసులు నమోదవగా వైద్య ఆరోగ్యశాఖ, పశువైద్య శాఖలు అప్రమత్తమై వైద్య ఆరోగ్య కార్యక్ర మాలను విస్తృతం చేశాయి. ఐదేళ్ల కిందట హుకుంపేట మం డలం పనసపుట్టు గ్రామంలో ఆంత్రాక్స్ సోకి ఇద్దరు గిరిజ నులు మృత్యువాత పడ్డారు. పనసపుట్టుతో పాటు సమీప గ్రామాల్లోని పశువులన్నింటికీ ఆంత్రాక్స్ నివారణ టీకాలను వేశారు. కొంత కాలంగా ఆంత్రాక్స్ కేసులు నమోదు కాకపో వడంతో వైద్యారోగ్యశాఖ అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. కానీ మరల దొరగూడ గ్రామంలో ఏడుగురు గిరిజనులకు ఆంత్రాక్స్ లక్షణాలు ఉండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ, పశువైద్య శాఖలు అప్ర మత్తమయ్యాయి.

నిల్వ మాంసంతో వ్యాధుల బారిన....

వ్యాధులు సోకిన పశువులు, మేకలు, గొర్రెలను గిరిజనులు ఖననం చేయకుండా వాటిని కోసుకు తినడం వల్లనే ఆం త్రాక్స్ బారిన పడుతున్నారని అప్పట్లో పూణెకు చెందిన వైద్య బృందం, కేజీహెచ్‌లోని వైద్య నిపుణులు నిర్ధారిం చారు. 2008లో ఆంత్రాక్స్ కేసులు వెలుగు చూసిన కర్లపొ దర్ గ్రామంలో గిరిజనులు కూడా మృతి చెందిన పశువు లను కోసి వాటిని నిల్వ ఉంచి వండుకు తినడం వల్లనే ఆం త్రాక్స్ బారిన పడ్డారు. వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడంతో మర ణాలు కూడా సంభవించాయి. హుకుంపేట మండలంలోని పనసపుట్టు గ్రామంలో కూడా మృతి చెందిన పశు మాం సాన్ని గిరిజనులు తినడం వల్లనే ఆంత్రాక్స్‌కు గురయ్యారు. ప్రస్తుతం దొరగూడలో ఏడుగురు గిరిజనులకు కూడా ఆం త్రాక్స్ లక్షణాలుగా వైద్య బృందం అనుమానాలు వ్యక్తం చేస్తుంది. ఈ గ్రామంలో కొద్దిరోజులు నుంచి మేకలు మృ త్యువాత పడుతుండడం, వాటిని గిరిజనులు తినడంతో అనారోగ్య సమస్యలు తలెత్తాయి.

పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు

దొరగూడ గ్రామంలో ఏడుగురు గిరిజనులకు ఆంత్రాక్స్ లక్షణాలుగా అనుమానిస్తున్నామని, వారికి రక్తపరీక్షలతో పాటు మెరుగైన వైద్య సేవలు కూడా కల్పిస్తున్నామని డీఎం హెచ్‌వో డాక్టర్ బి.సుజాత సాక్షికి తెలిపారు. ఆంత్రాక్స్ కేసు లపై ఆయా గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహి స్తామని తెలిపారు.

దొరగూడ గ్రామం.. వ్యాధులతో సావాసం..

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ అత్యంత మారుమూల గ్రామం దొరగూడ. గ్రామంలో కనీసం పదో తరగతి చదివిన విద్యావంతులు ఒక్కరూ లేకపోవడం గమనార్హం. గ్రామస్తులకు పారిశుధ్యం, పరి సరాల పరిశుభ్రతపై కనీస అవగాహన లేకపోవడం వారికి శాపంగా మారింది. ఆ గ్రామంలో 17 పీవీటీజీ గిరి జన కుటుంబాలకు చెందిన 73 మంది జనాభా జీవిస్తు న్నారు. ఇటీవలే వేసిన మట్టి రోడ్డు భారీ వర్షాలకు కోతకు గురైంది. తాగునీటి కోసం గ్రావిటీ పథకం ఉన్నప్పటికీ ఆ నీటిని గ్రామ గిరిజనులు వేడి చేసి తాగకపోవడంతో వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధులు వస్తే ఆకు పసర మందులతో కాలం వెళ్లదీస్తూ, ప్రాణాంతకమైన వ్యాధులతో మృత్యువాత పడుతున్నారు. ప్రభుత్వం అం గన్‌వాడీ కేంద్రం ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథ కంలో పప్పు, పాలు, గుడ్లు, మల్టీ గ్రెయిన్ ఆటా(గో ధుమ పిండి)వంటి సరుకులను అందిస్తుంది. కానీ దాని విలువ తెలియని గ్రామస్తులు వాటిని వృధాగా పడేస్తు న్నారు. దీంతో గ్రామంలో చిన్నారులు పోషకాహార లోపంతో ఉన్నారు. రెండు నెలల వ్యవధిలో దొరగూడ గ్రామంలో 40 మేకలు విరోచనాలతో మృత్యువాత పడగా, ఆయా మేకలను వండుకుని గ్రామస్తులు తినడం తో ఆంత్రాక్స్ వంటి అనుమానిత వ్యాధుల బారిన పడా ల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజు రోజుకు వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల కిందట గ్రామంలో 29 మంది చిన్నారులు ఉండగా, ప్రస్తుతం 18 మంది మాత్రమే ఉన్నారు. వ్యాధులతో 11 మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించి, గ్రామస్తులను వ్యాధుల నుంచి విముక్తి కలిగించాలని పలువురు కోరు తున్నారు.

వైద్య శిబిరం నిర్వహించాం

దొరగూడ గ్రామంలోవైద్య సిబ్బందితో పర్యటించాం. వైద్య శిబిరం నిర్వహించాం. ఏడుగురికి ఆంత్రాక్స్ లక్ష ణాలు ఉన్నట్టు అనుమానం కలగడంతో శాంపిల్స్ సేకరించాం.గ్రామంలో పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాం. పరీక్షలకు పంపిన రిపోర్టు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటాం.

– లీలాప్రసాద్, ఏడీఎంఅండ్‌హెచ్‌వో, పాడేరు

ప్యాకేజ్డ్ వాటర్‌కు ఐఎస్‌ఐ సర్టిఫికెట్ తప్పనిసరి

జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రవికుమార్



దేవరాపల్లిలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఆహార భద్రత అధికారి రవికుమార్

దేవరాపల్లి : ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్‌లకు ఐఎస్‌ఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని అనకాపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.రవికుమార్ అన్నారు. దేవరాపల్లిలోని దార్ల ప్యాకేజ్డ్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్లాంట్‌కు సంబంధించిన ధ్రువప త్రాలు పరిశీలించారు. ప్లాంట్‌కు ఐఎస్‌ఐ సర్టిఫికెట్ లేదని గుర్తించి, ప్లాంట్ యజమానికి హెచ్చరికగా నోటీసును అంద జేశారు. వారం రోజుల్లోగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ద్వారా ఐఎస్‌ఐ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. లేకుం టే వారం తర్వాత మరోమారు తనిఖీ చేసి వాటర్ శాంపిల్ సేకరించి, ప్లాంట్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను సైతం విధిగా పొందాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ సమస్యలపై ఫోన్ నంబర్ 9573295662కు ఫిర్యాదు చేయవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.

215 కిలోల గంజాయి స్వాధీనం

- ఆటో సీజ్, ముగ్గురు నిందితులు పరార్
- అదుపులో మైనర్ బాలుడు

సాక్షి, పాడేరు : హుకుంపేట మండలం జి.బొడ్డాపుట్టు సమీపంలో శుక్రవారం వాహనాలు తనిఖీ చేపట్టగా 215 కిలోల గంజాయితో ఆటోను సీజ్ చేశామని పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సీఐ సంతోష్‌కు మార్, ఎస్‌ఐ టి.సురేష్‌కుమార్ తెలిపారు. ఏపీ 31 టీహెచ్ 3228 నంబర్ గల ఆటోలో గంజాయి రవాణా వెలుగు చూసిందన్నారు. గంజాయి రవాణా చేస్తున్న బడ్నాని జోగులు, రాంబాబు, చందక శ్రీను అనే వ్యక్తులు పరార్ కాగా, ఓ మైనర్ బాలుడు పట్టుబడ్డాడని తెలిపారు. నిందితులు డుంబ్రిగుడ మండలం పడాల్‌పుట్టు గ్రామస్తు లుగా గుర్తించి కేసు నమోదు చేశామని, వారిని తొందర లోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



విద్యుతాఘాతంతో మృతిచెందిన జోగయ్య

వీఆర్‌పురం : విద్యుత్ స్తంభానికి దమ్ము ట్రాక్టర్ వీల్ తగల డంతో మెయిన్‌లైన్ వైర్ తెగి పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన శ్రీరామగిరి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగింది. ఏఎస్‌ఐ ఎ.రాధాకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తోటపల్లి (మొద్దులగుడెం) గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద అదే గ్రామానికి చెందిన తెల్లం జోగయ్య(30) కొంతకాలంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే వరి చేలను దమ్ము చేసేందుకు ట్రాక్టర్‌ను గ్రామంలోని తీసుకువె ళ్లాడు. దుక్కి చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ చిన్న మరమ్మతుకు గురైంది. వీఆర్‌పురంలోని ట్రాక్టర్ షెడ్డుకు వెళ్లి మరమ్మతు చేయించుకొని తిరిగి తోటపల్లి వస్తున్న క్రమంలో మార్గం మధ్యంలోని శ్రీరామగిరి క్రాస్‌రోడ్‌వద్ద ట్రాక్టరు మలుపు తిప్పాడు. దీంతో ట్రాక్టర్‌కు అదనంగా బిగించిన దమ్ము చక్రం రోడ్డుకు పక్కగా ఉన్న 6.3 కేవీ విద్యుత్ సరఫరా జరిగే విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో పైన విద్యుత్ సరఫరా జరుగుతున్న వైపు తీగ తెగి ట్రాక్టర్ నడు పుతున్న జోగయ్య పై పడింది. దీంతో అతడు విద్యుదాఘా తానికి గురై సంఘటన ప్రదేశంలోనే మృత్యువాతకు గురయ్యాడు. మృతుడి భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్టు ఏఎస్‌ఐ చెప్పారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన జోగయ్య కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం ద్వారా మంజూరై నట్టు తహసీల్దార్ ఎన్.శ్రీధర్ వెల్లడించారు.

బైకులు ఢీకొన్న ఘటనలో మరో వ్యక్తి మృతి

సాక్షి, పాడేరు : చింతపల్లి మండలం మడిగుంట సమీపంలో గురువారం రెండు బైకులు ఒకదానిని ఒకటి ఢీకొని ప్రమా దానికి గురైన సంఘటనలో మరో యువకుడు కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. పెదబ యలు మండలం జామిగుడ పంచాయతీ గుంజివాడ గ్రామానికి చెందిన ఉల్లంగి సూరిపడాల్ అనే గిరిజన యువకుడు తీవ్ర గాయాలు పాలవడంతో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య సేవలు కల్పించి కేజీ హెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సూరిప డాల్ మృతి చెందడంతో విషాదం నెలకొంది. ఈ ప్రమాద ఘటనలో గురువారం ముగ్గురు మృతి చెందగా సూరిప డాల్ మరణంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఈ ప్రమాద సంఘటనపై చింతపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. గురువారం మృతి చెందిన గుంట జోసెఫ్, పాంగి మత్స్యరాజు, పాంగి సన్నిల మృతదేహాలకు శుక్ర వారం శవపరీక్షలు జరిపి వారి కుటుంబాలకు అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ A.U. డిస్టెన్స్ డిగ్రీ, PG & A.P. Open స్కూల్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V- 1399]

Real Estate

FLAT FOR SALE

■ Luxury 3 BHK Flat 1600 Sft. for Sale in Sujathanagar Very near to BRTS Road (50 Mtrs) with Poshly furnished and High end Amenities. Ph : 78934 42101 [V- 791144]

■ పెందుర్తికి దగ్గర్లో అన్ని వసతులతో 2 Bed Room Flats కలవు. భీమిలి సముద్రపు ఫెసింగ్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V-2255]

■ 36 Laksh, 880 Sft. 2 BHK North & South Facing, Car Parking, Sheela Nagar Venkateswara Colony NH-5 to 200 Matas distance. Ph : 73306 75464, 91336 49558 [V-1140]

■ 3 BHK Flats 1250 Sft North & South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-541]

■ రెడి టు ఆక్యూపై న్యూ ఫ్లాట్స్ 2 bhk 1170 & 1050 sft,N/F,S/F, మెయిన్‌రోడ్ శీలానగర్, అయ్యప్పస్వామిటెంపుల్ Back, Nearby 150 Meters రీజనబుల్ ప్రైస్. 94940 12169 [G-4998]

LAND FOR SALE

■ విశాఖ - నర్సీపట్నం అడ్డురోడ్ జంక్షన్‌కి 2 కి.మీలో దూరంలో 3.6 Acr & యలమంచిలి NH-16 కి దగ్గరలో పెనుగొల్లు ధర్మవరంలో 2.8 Acr అమ్మకం. సంప్ర : 99490 02311, 91103 63849 [V- 791212]

■ తగరపువలస "Y" జంక్షన్ పోలిపల్లి నేషనల్ హైవే ఫేసింగ్‌తో 20 సెంట్లు (1000 చ॥గ॥) కమర్షియల్ సైట్, ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకంనకు కలదు. ఆల్ కమర్షియల్ పర్పస్‌కు అనుకూలం. ఫోన్ : 76720 16183 [V-1230]

■ 9.6 Acres Agricultural Land for Sale. S.L. Nagar, Pedapudi Village Butchayyapeta Mandal, Anakapalli Dist. Cont : 92471 02618 [V- 5191]

PLOT FOR SALE

■ GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5207]

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1404]

■ సింహాచలంకు 5 కి.మీ.దూరంలో వెంటనే ఇల్లు కట్టుకొడానికి 100, 120, 140, 160, 200, 300 చ॥గ॥ స్థలాలు అమ్మకమునకు కలవు. ఫోన్ : 77990 97519 [V- 2048]

■ విశాఖపట్నం-తిమ్మాపురం బీచ్‌రోడ్డుకు అతి సమీపంలో ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు నార్త్‌ఫేసింగ్ (40x55) 245 గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 77299 50617 [G-461]

SITE FOR SALE

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791142]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

■ బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది మా డబ్బుతో విడిపించి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. వెండి కూడా కొనబడును. © 88978 87700 [B-773]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791141]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791804]

■ యెహోవనిస్ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మాదవదార : 97047 13010 [V- 791140]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791214]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రొఓవెన్, అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5206]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1376]

Wanted

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784297]

■ సాత్వికాస్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్, www.sathvikas.in © 9014078914, 9966660227. [T-1140410]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డిగ్రీ/ B.Tech / MBA చదివిన 25సం॥ లోపు ఫిమేల్స్ కావలెను. జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 93855 55588 [V-791756]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ వరకు చదివిన యువకులు కావలెను. వయస్సు : 25సం॥లోపు, జీతం : 20K to 30K. ఫోన్ : 95155 93923 [V- 791755]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫిమేల్స్ టెలికాలర్స్ / కంప్యూటర్ ఆపరేటర్స్‌గా పనిచేయుటకు కావలెను. వయస్సు : 23సం॥లోపు, జీతం : 15వేలు. ఫోన్ : 99661 82900 [V- 791754]

■ మెస్‌లో పనిచేయుటకు వంట మనుషులు కావలెను. Service చేయుటకు స్త్రీ / పురుషులు, కటింగ్ మాస్టర్స్, Assistant కావలెను. పనిచేయు సమయం : 6am to 4pm. ఫోన్ : 81794 39944 [V- 906]

■ Wanted Teachers & Academic Coordinator Female Fluency in English. Ideal Lead Shool, Rajeev Nagar Road, Kurmannapalem. Ph : 92992 56828 [V-1148]

■ Part Time work from home with team support Eligibility : all 18 years above employees, students, housewife retired persons. Ph : 80960 63381 [V-9600]

■ Wanted Telecallers (Female) Team Leader for Digital Media Promotion Company. Qlf : Degree, Exp. Min One Year. Salary : 10k to 25k + Incentives . Ph : 99859 27377 [V-791149]

■ Power Media Event Management Hiring Marketing Managers with Good Communication Skills Any Degree, MBA (Male & Female). Ph : 98851 29483, 99498 48943 [V-791148]

■ వైజాగ్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు కావలెను. భోజనం + వసతి ఉచితం. జీతం : 10,000/- ఫోన్ : 96404 28395, 99598 04466 [V- 791145]

■ సాయికృష్ణ రెస్టారెంట్ & బార్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న Chinese కుక్స్ కావలెను. శాంతిపురం, విశాఖపట్నం. ఫోన్ : 97001 81717, 94949 18176 [V-749997]

■ రోజుకి 4 గం॥లు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. జీతం : 8K to 10K + ఇన్సెంటీవ్. ఫోన్ : 74165 10738 [V-749995]

■ NAD జంక్షన్ ఆఫీసులో పనిచేయుటకు Male & Female జీతం మరియు కమీషన్ Basic మీద కావలెను. ఫోన్ : 77802 93389, 93904 57672 [V-1147]

■ Wanted Exp. Front Offoe Asst. (M/F), Bell boys, House Keeping Staff for Eesha Elite Hotels, Dabagardens. Ph : 89777 79577, 98491 29931 [V-3128]

■ ఋషికొండ, ఎండాడ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం : రూ.15,000/- సంప్రదించండి ©: 97057 67888, 97051 56111 [R-169]

■ ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు వర్క్ చేయుటకు టెలీకాలర్స్, హౌస్‌కీపింగ్, స్పాథెరపిస్ట్‌లు కావలెను. © 79935 85613, 80968 72460 [B-381]

■ శామ్ టొబాకో ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ వారి ఉత్పత్తులను విక్రయించడానికి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలవారీగా స్టాక్ పాయింట్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు ASM, SO మరియు ISR కావలెను. PH:9502151416, 8884553403. [S-745989]

■ Wanted BTech Mech. Freshers for Trainee Role at Patancheru Hyd Manufacturers of Aerospace, Defence, Power Salary 12k. with accommodation Email: industries.bhargava@gmail.com [WB-25050]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k - 30k. ఫోన్: 9640258899 / 9640198899. [H-783623]

■ ప్రముఖ ISO Certified కం.లో పనిచేయుటకు అనుభవం గల సూపర్ వైజర్స్, ఫీల్డ్‌ఆఫీసర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 16K-22K కన్సల్టెన్సీ కాదు. అచ్చుతాపుం. 9989806121 [HA-8337]

■ ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయుటకు మండలాల వారీగా డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీ యమైన జీతం. Qualification : 10th above Cont: © : 77309 67646; 93478 23689 [R-263006]

■ District wise Maricoeting Managers Male & Female, Good Salary + Percentage. Contactg: 9059481146,9059681146 [G-598]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





విశాఖలో శుక్రవారం పర్యటించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు సన్మానించారు.

సకాలంలో బకాయిలు చెల్లిస్తే రాయితీలు



మాట్లాడుతున్న రీజినల్ చీఫ్ మేనేజర్ సూర్యనారాయణ మూర్తితో, చిత్రంలో అధికారులు

వై.రామవరం: సకాలంలో బ్యాంకు బకాయిలు చెల్లించి ప్రభుత్వ రాయతీలు పొందాలని రైతుల కు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా తుని రీజినల్ కార్యాలయ చీఫ్ మేనేజర్ సూర్యనారాయణ మూర్తి సూచించారు. చవిటి దిబ్బలులో ఏలేశ్వరం ఎస్‌బీఐ (ఏడీబీ) బ్రాంచి చీఫ్ మేనేజరు నూతన్‌కుమార్ ఆధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన అవగాహన సదస్సులో రీజనల్ చీఫ్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాజాత కార్యక్రమం ద్వారా రైతులకు ఎస్‌బీఐ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్లతో పాటు పలువురు బ్యాంకు అధికారులు ఎస్‌బీఐ బీమాపై అవగాహన కల్పించారు. లక్ష రూపాయల రుణ బకాయిని ఏడాదిలోగా చెల్లిస్తే 58 పైసలు, అంతకంటే ఎక్కువ రుణ బకాయిని ఏడాదిలోగా చెల్లిస్తే 25పైసలు వడ్డీ వర్తిస్తోందన్నారు. బకాయిని సకాలంలో చెల్లించి, వడ్డీ రాయితీలు పొంది, మరింత ఎక్కువ సొమ్మును రుణంగా పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా సక్రమంగా రుణాలు చెల్లించిన డ్వాక్రా సంఘాలకు రూ. 5కోట్లు చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం గౌరవ అతిథులుగా హాజరైన ఎస్‌ఐ గంట పృధ్వీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ.తాతారావు, యాట్ల రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వలాల లింగారెడ్డి, కంచర్ల విజయ్‌కుమార్, ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం రాత్రి ఒంటిగంట వరకు కొనసాగింది. కార్యక్రమానికి హాజరైన వారికి భోజనం ఏర్పాటు చేశారు. ఏలేశ్వరం బ్రాంచి ఫీల్డు ఆఫీసర్లు కె.వెంకటేశ్వరరావు, గోవిందు, సిబ్బంది రవీంద్రనాథ్, వై.రామవరం బ్రాంచి మేనేజర్ యు.నాగరాజు, సిబ్బంది దీపక్, శ్రీనివాస్, వీర్రాజు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

గూడెంకొత్తవీధి : యాజమాన్య పద్ధతిలో వ్యవసాయ సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ పి.సీతారాం, డాక్టర్ కె.మోహన్ అన్నారు. మండలంలోని ఎర్నాబెల్లి, సంకాడ, వసువాడ ప్రాంతాల్లో శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గిరిజనులు సాగు చేస్తున్న వరి, పసుపు, వేరుశనగ, మొక్కజొన్న, తదితర పంటల సాగు, ఆశించిన తెగులు, నివారణపై సూచనలు, సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. చీడపీడలు సోకితే యాజమాన్య పద్ధతుల ద్వారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు సందీప్ నాయక్, జి.కె.వీధి, చింతపల్లి మండల వ్యవసాయ అధికారులు మధుసూదన్, కన్నబాబు, సంకాడ, రింతాడ ఆర్‌బీకే సాగిన కృష్ణ, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసు ఔదార్యం



గణేష్‌ను పాఠశాలలో చేర్పిస్తున్న మహిళా పోలీసు శాంతి

గూడెంకొత్తవీధి : గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులతో చదివించే స్తోమత లేక తల్లిదండ్రులు తమ కుమారుడిని ఓ దుకాణంలో బాల కార్మికుడిగా చేర్పించారు. ఆ బాలుడిని ఓ మహిళా పోలీసు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఔదార్యం చాటుకున్నారు. మాలిగుడ గ్రామానికి చెందిన కొర్ర గణేష్ ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఫీజులు చెల్లించలేక బడికి దూరమై ఆర్.వి.నగర్‌లోని ఓ కిరాణా దుకాణంలో పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న జి.కె.వీధి మహిళా పోలీసు శాంతి బాలుడు గణేష్‌ను కలిసి, కొత్తూరులోని ఆశ్రమ పాఠశాలలో బాలుడిని చేర్పించారు. హెచ్‌ఎం రాజాం నాయుడు విద్యార్థి పేరును రిజిస్టర్‌లో నమోదు చేశారు. వార్డెన్ గిరి ప్రసాద్ తదితరులున్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని లగిసపల్లి, మినుములూరు పంచాయతీ కేంద్రాల్లో గ్రామ సచివాలయ భవనాలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల చెంతకే అందుతున్నాయన్నారు. గతంలో సమస్యలపై సమస్యలపై ఫిర్యాదు కోసం మండల కేంద్రాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారని స్పష్టం చేశారు. గ్రామ సచివాలయ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబులను స్థానిక సర్పంచ్‌లు, గ్రామ సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకలమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.గాయత్రీదేవి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ సరస్వతి, సర్పంచ్‌లు పార్వతమ్మ, చిట్టమ్మ, రాంబాబు, మీన, బొంజుబాబు,రాంబాబు, చిట్టిబాబు, లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీలు రామకృష్ణపాత్రుడు, నర్సింహమూర్తి, భానుమతి, సన్యాసయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి, మాజీ మండల అధ్యక్షుడు సింహాచలం, ఎంపీడీవో సాయి నవీన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చిత్రంలో ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నర్సింగరావు

క్లుప్తంగా...

నాడు-నేడుతో పాఠశాలలకు మహర్దశ


లుంగుపర్తిలో పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నీలవేణి, అధికారులు

అనంతగిరి: లుంగుపర్తిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలకు నాడు-నేడు రెండో విడతలో రూ.1.07కోట్లతో చేపట్టనున్న అదనపు భవన పనులకు ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ సన్యాసిరావు, అధికారులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు ద్వారా పాఠశాలలకు మహర్దశ చేకూరిందన్నారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కృషితో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు.హెచ్ఎం ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, శ్రీను, టీడబ్ల్యూ ఏఈ గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కృష్ణమూర్తి, కృష్ణారావు, ప్రసాద్, కార్యదర్శి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై అవగాహన

దుంబ్రిగుడ: అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు ద్వారా చేపట్టనున్న పనులపై కమిటీ సభ్యులకు సీడీపీవో నీలిమ శుక్రవారం అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణంలో భాగంగా సామగ్రి సప్లై, నాణ్యత పరిశీలన, బిల్లు, ఓచర్లు తదితర అంశాలను వివరించారు.

ఎంపీడీవోకు అభినందనలు


ఎంపీడీవో వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ ఉషారాణి, నాయకులు

అరకులోయ రూరల్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో చీపురుపల్లి వెంకటేష్‌ను ఎంపీపీ ఉషారాణి తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, ఎంపిటీసీ సభ్యులు శత్రుఘన్, రాంచందర్, భీమరాజు, సర్పంచ్ దాసుబాబు, నాయకులు రామ్మూర్తి, నగేష్, నర్సింగ్, తదితరులున్నారు.

జీసీసీ డిపో తనిఖీ


రికార్డులు తనిఖీ చేస్తున్న జీసీసీ డీఎం కృపానందం

గూడెంకొత్తవీధి : పెదవలస వారపు సంతలో జీసీసీ డిపోను బ్రాంచి మేనేజర్ కృపానందం శుక్రవారం తనిఖీ చేశారు. స్టాకు, రికార్డులు పరిశీలించారు. తేనె, ఉసిరి, రాజ్మా, కాఫీ, నరమామిడి చెక్క తదితర అటవీ ఉత్పత్తులను జీసీసీలో విక్రయించుకోవచ్చని ఆయన సూచించారు. దళారులను విక్రయించి మోసపోవద్దన్నారు. నేరుగా జీసీసీకి విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధరను పొందవచ్చన్నారు. సేల్స్‌మెన్ బాలరాజు, నారీ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

కొయ్యూరు: స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగేంద్రను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ అల్లూరి నడయాడిన ప్రాంతంలో విధులు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ బడుగు రమేష్, తహసీల్దార్ తిరుమలరావు, సీఐ స్వామినాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ సారా, గంజాయి కట్టడికి ఎస్ఐ నాగేంద్ర విశేష కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగాంగా ఎస్ఐ దంపతులను సన్మానించారు. ఎం.వి.ఎస్ ప్రసాద్, పోలీసులు, సర్పంచ్‌లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రాంబిల్లి స్టేషన్ నుంచి రాజారావును కొయ్యూరు ఎస్ఐగా నియమించారు. ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.


ఎస్ఐ నాగేంద్ర దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, సీఐ, తహసీల్దార్, సిబ్బంది

పశువ్యాధులపై అవగాహన అవసరం


దొరగూడలో గొర్రెకు వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న ఏడీ రాజారవికుమార్

ముంచంగిపుట్టు: పశువ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పాడేరు పశు సంవర్ధకశాఖ ఏడీ రాజారవికుమార్ అన్నారు. లక్ష్మీపురం పంచాయతీ దొరగూడ గ్రామంలో పశు వైద్యాధికారి ఎం.సౌజన్యదేవి ఆధ్వర్యంలో ఏడీ రాజారవికుమార్ సమక్షంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు.గొర్రెలు, మేకలకు వ్యాక్సినేషన్ వేశారు. గతంలో గ్రామంలో మృతి చెందిన మేకలకు సంబంధించిన వివరాలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన మేకల ప్రదేశాల్లో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏడీ రాజారవికుమార్ మాట్లాడుతూ వివిధ వ్యాధులతో మృతి చెందిన మేకలు, గొర్రెల మాంసం తినడం ప్రమాదకరమన్నారు. మృతి చెందిన మూగజీవాలను గ్రామానికి దూరంగా గోతి తీసి పూడ్చాలన్నారు. మేకలు, గొర్రెలు, పశువులు వ్యాధిన బారిన పడితే పశు వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని గిరిజనులకు సూచించారు. సిబ్బంది రఘునాథ్, రామునాయుడు, బుద్ధు, రాజుబాబు, బుచ్చిరాజు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ రాజేశ్వరి

గూడెంకొత్తవీధి : మండల కేంద్రంలోని ఎంపీటీసీ నిధులు రూ.1.50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామని ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి తెలిపారు. మండల కేంద్రంలో రోడ్డు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.


ఎగరచ్చపల్లిలో రోడ్డు పనులు చేస్తున్న గ్రామస్తులు

శ్రమదానంతో రోడ్డు పనులు

జి.మాడుగుల: జి.మాడుగుల-చింతపల్లి ప్రధాన రోడ్డు నుంచి ఎగరచ్చపల్లి గ్రామానికి సరైన రహదారి లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారులకు విన్నవించినా స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికులు శుక్రవారం శ్రమదానంతో గ్రామానికి తాత్కాలిక రహదారి నిర్మాణ పనులు చేసినట్టు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎగరచ్చపల్లి గ్రామానికి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

నేడు సొవ్వలో పశు వైద్య శిబిరం

దుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు పశువైద్యాధికారి గౌతమ్ చెప్పారు. పశువులకు, గొర్రెలు, మేకలకు వైద్య పరీక్షలు చేసి, వ్యాక్సిన్లు వేయనున్నట్టు తెలిపారు.

200 మందికి వైద్య పరీక్షలు


శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

హుకుంపేట: చీకుమద్దుల పంచాయతీ కేంద్రంలో ఏకలవ్య, నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. సంస్థ ప్రతినిధి జగన్నాథరావు, సిబ్బంది శ్రీను, బొంజున్నదొర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

అరకులోయ రూరల్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జి.దేముడుబాబు, సిబ్బంది జోక్యం చేసుకొని రాస్తారోకోను విరమించారు. అనంతరం స్థానిక కాలేజీలో నెలకొన్న సమస్యలపై తహసీల్దార్ వేణుగోపాల్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు హరి, ప్రసాద్, ధనలక్ష్మి తదితరులు వినతిపత్రం అందజేశారు.

సీఐపై ఆరోపణలు తగవు


ఎస్పీ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

సాక్షి,పాడేరు : అరకులోయ సీఐ జి.దేముడుబాబు అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని, ఆయనపై తప్పుడు ఆరోపణలు చేయడం భావ్యం కాదని, ఈ ఘటనపై విచారణ జరపాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌కు అరకులోయ వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.పోలీసుశాఖ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వారు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శెట్టి అప్పలు, రఘునాథ్, దొన్ను, రామ్మూర్తి, యాసిన్, రామారావు, టీడీపీ నాయకులు బాబూరావు, కళావతి, ద్రౌపది తదితరులు ఎస్పీని కలిసి విన్నవించారు.


గంగాధర్‌స్వామి

అరకులోయ రూరల్: అరకులోయ సీఐ జి.దేముడుబాబుపై కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర్‌స్వామి చెప్పారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సారా, గంజాయి కట్టడికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పర్యటించి గిరిజన యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధితో తదితర అంశాలపై చైతన్య పరుస్తున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్న సీఐ దేముడుబాబుపై ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనికోరారు.

వృద్ధురాలికి పాముకాటు: డోలీతో తరలింపు



సాక్షి,పాడేరు : సలుగు పంచాయతీ దబ్బగరువు గ్రామానికి చెందిన డిప్పల చిట్టమ్మ(60) అనే వృద్ధరాలు గురువారం అర్ధరాత్రి పాముకాటుకు గురైంది. అర్ధరాత్రి కావడం, గ్రామానికి సరైన రహదారి సదుపాయం లేకపోవడంతో శుక్రవారం ఉదయం డోలిమోతతో ఈదులపాలెం పీహెచ్‌సీకి తరలించారు. వైద్య సిబ్బంది చిట్టమ్మకు వైద్య చికిత్సలు కల్పించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో కోలుకుంటుంది. గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

క్లుప్తంగా...

ఆ నేత్రాలు సజీవం

- రోడ్డు ప్రమాదంలో మరణించిన కుమారుడు
- నేత్రదానానికి ముందుకొచ్చిన గిరిజన మాతృమూర్తి



కుటుంబ సభ్యులకు సరిఫికెట్ అందిస్తున్న ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సిబ్బంది



ఉల్లంగి సూరి పడాల్(ఫైల్)

పెదబయలు: పుట్టెడు దుఃఖం లోనూ ఓ మాతృమూర్తి తన ఉదార స్వభావాన్ని చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో మరణించిన కుమారుడు చూపు సజీవంగా ఉండాలని ఆమె కోరుకుంది. వెంటనే విశాఖపట్నం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు సమాచారం అందించి నేత్రాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది. ఈ నెల 25న అల్లూరి జిల్లా చింతపల్లి –లంబసింగి మధ్య రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందిన విషయం విదితమే. వీరిలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్న ఉల్లంగి సూరిపడాల్(22)కు తీవ్ర గాయాలు కాగా, నర్సీపట్నం ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించి వైద్యం అందిస్తుండగా శుక్రవారం ఉదయం మృతి చెందాడు. పెదబయలు మండలం మారుమూల జామిగుడ పంచాయతీ గుంజివాడ గ్రామానికి చెందిన అతడి తల్లి సన్యాసమ్మ, మావయ్య వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ ముందుకొచ్చి నేత్రదానం చేశారు.

ఉపమాకలో తిరువీధి సేవ

నక్కపల్లి: శ్రావణమాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాకలో గోదాదేవి అమ్మవారికి తిరువీధి సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్షేత్ర పాలకుడు వేణుగోపాలస్వామి, స్వామివారి ఉత్సవమూర్తులకు విశేష పూజలు, తదుపరి గోదాదేవి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చన చేశారు.

చిట్టి గుండెకు చిన్ని సహాయం

- చందాలు సేకరించిన చిన్నారులు



ఆకాశ్ కోసం చిన్నారులు సొమ్ములు సేకరిస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి: చిట్టి గుండెకు చిన్ని సహాయం చేయండంటూ స్థానిక ఎంపీపీ పాఠశాల చిన్నారులు శుక్రవారం వీధివీధికీ తిరిగి అర్థించారు. పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న చీడి ఆకాశ్ గుండెకు రంధ్రం పడటంతో వైద్యం చేయాల్సి ఉంది. దీంతో తమ వంతు సహాయం చేయాలన్న తలంపుతో డిబ్బీ చేతపట్టి చందాలు సేకరించారు. సేకరించిన సొమ్ము ఆకాశ్‌కు అందజేస్తామన్నారు. చిన్నారులు తమ పాకెట్ మనీ కూడా డిబ్బీలో వేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

స్వచ్ఛతలో రికార్డ్

- 28 కిలో మీటర్లు..25 వేల మందితో సాగరతీర శుభ్రత
- తరలివచ్చిన జనం.. హుషారుగా సాగిన కార్యక్రమం
- తీరప్రాంతాన్ని కాపాడుకుందామన్న మంత్రి ఆదిమూలపు సురేష్



మెగా బీచ్ క్లీనింగ్‌లో విద్యార్థులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకుందామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన పార్లె ఫర్ ది ఓషన్ సంస్థతో బీచ్ శుభ్రపరిచే కార్యక్రమాన్ని రామకృష్ణ బీచ్‌లో భారీ ఎత్తున శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లె సంస్థతో తీర ప్రాంత స్వచ్ఛతపై ఒప్పందం చేసుకుంటున్నట్టు చెప్పారు. సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో మొదటిసారిగా బీచ్ శుభ్రత కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు. విశాఖలో 25 వేల మందితో 28 కిలోమీటర్ల దూరం 40 పాయింట్లలో మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించినట్టు వివరించారు. మొత్తంగా 70 టన్నుల వ్యర్థాలను సేకరించారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ పార్లె సంస్థతో ఒప్పందం చేసుకున్నామని, రీసైక్లింగ్ ద్వారా వివిధ వస్తువులను తయారు చేస్తారన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సంపత్ కుమార్, పార్లె ఫర్ ఓషన్స్ సిరిల్ ప్రతినిధి త్రిపాఠి పాల్గొన్నారు.

భీమిలి నుంచి ఆర్కే బీచ్ వరకు ..

తీర ప్రాంతంలోని 40 పాయింట్లలో స్వచ్ఛత కార్యక్రమం జరిగింది. నేవల్ క్యాంటీన్, గోకుల్ పార్క్‌బీచ్, వుడా పార్క్ లైట్‌హౌస్, వుడాపార్క్ బీచ్, వుడాపార్క్ జాలరిపేట, జాలరి ఎండాడ, నూకాలమ్మ ఆలయం, తెన్నేటిపార్కు (జోడుగుళ్లపాలెం), రాక్ పాయింట్ బీచ్, సాగర్ నగర్ బీచ్, ఇస్కాన్ టెంపుల్ బీచ్, రాడిషన్ బ్లూ బీచ్, రుషికొండ, పెద్ద రుషికొండ, మరిడిమాంబ ఆలయం, రామానాయుడు స్టూడియో, తిమ్మాపురం రోడ్డు, తిమ్మాపురం హ్యాచరీస్, తిమ్మాపురం హిల్‌డౌన్, తొట్లకొండ, మంగమారిపేట, వారిజ ఆశ్రమం, రెల్లిబీచ్, మంగమారిపేట నార్త్, సౌత్, చేపలుప్పాడ, ఐఎన్ఎస్ కళింగ, ఐఎన్ఎస్ కళింగ బీచ్, సోలార్ పవర్‌ప్లాంట్, ఐఎస్ఎస్ కళింగ సోలార్‌పవర్ ప్లాంట్, ఎర్రమట్టి దిబ్బలు, సత్తెమ్మతల్లి ఆలయం, మార్లిన్ సిటీ బీచ్ రిసార్ట్, మానవతా చర్చ్, ఎస్‌వోఎస్ జంక్షన్, బీసీ గర్ల్ హాస్టల్, భీమిలి బీచ్ రోడ్డు, భీమిలి ప్రాంతాల్లో మెగా బీచ్ క్లీనింగ్ జరిగింది.



ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



మెగా బీచ్ క్లీనింగ్‌లో విద్యార్థులు, జనసందోహం

దేశానికే గ్రామ వలంటీర్ల వ్యవస్థ ఆదర్శం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- వలంటీర్ల వ్యవస్థకు మూడేళ్లయిన సందర్భంగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో వలంటీర్ల నినాదాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్: గ్రామ వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పట్టణంలోని మోదకొండమ్మ తల్లి ఓపెన్ ఆడిటోరియంలో శుక్రవారం గ్రామ వలంటీర్లకు భారీ బహిరంగ సభ నిర్వహించారు. వలంటీర్ల వ్యవస్థ ఏర్పడి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గ్రామ వలంటీర్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు చేతబట్టి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్భ నర్సింగరావులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ వలంటీర్ల సేవలు ఎప్పటికి మర్చిపోలేమన్నారు. కరోనా సమయంలో వీరు అందించిన సేవలు చరిత్రాత్మకమన్నారు. ఇంటికే నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ బేధాలు లేకుండా అర్హులందరికీ పథకాలు చేరవేయడంతో వీరి పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీట నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కాళిదాస్, కొమ్ము సురేష్‌బాబు, రవి, గ్రామ వలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్మా రాంబాబు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

- అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి



మారేపల్లిలో వరి రైతుకు సలహాలిస్తున్న ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి

దేవరాపల్లి: ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చునని అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి. ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని మారేపల్లిలో ఆర్ఏఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త వి.చంద్రశేఖర్, డీఆర్‌సీ (డిస్ట్రిక్ రిసోర్స్ సెంటర్) అగ్రికల్చర్ ఆఫీసర్ పి. విజేతతో కలిసి శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వరి, చెరుకు పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు చేశారు. వ్యవసాయ అధికార్ల సూచనల మేరకు మాత్రమే ఎరువు వాడాలని సూచించారు. వరిలో పొటాష్ ఎరువు దమ్ములో 20 కేజీలు, పొట్ట దశలో 15 నుంచి 20 కేజీలు వేసుకోవాలన్నారు. చెరుకు పంటలో కాండం తొలిచే తొలుచు పురుగు ఆశించడాన్ని గుర్తించారు. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మిల్లీలీటర్ల ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఏవో ఎల్వై. కాంతమ్మ, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి లక్ష పసుపు కొమ్ములతో అర్చన



లక్ష పసుపు కొమ్ములతో అర్చన చేస్తున్న భక్తులు

నర్సీపట్నం: పట్టణంలోని వాసవీ పంచాయతన దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వాసవి ఆయుష్మాన్ క్లబ్ వారు లక్ష పసుపు కొమ్ములతో అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ఐదో శుక్రవారం కావడంతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.